ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 29 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 11 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# పాక్ కాల్పుల విరమణ ఉల్లంఘన

### పాక్ నమ్మక ద్రోహం
### సరిహద్దు రాష్ట్రాలపై మళ్లీ డ్రోన్‌లతో దాడి



**న్యూఢిల్లీ మే 10 (ప్రభాత ఉదయం):** కుక్క తోక వంకర అన్నట్లు.. పాకిస్తాన్ తన వక్రబుద్ధిని మరోసారి ప్రదర్శించింది. కాల్పుల విరమణను ఉల్లంఘించి.. సరిహద్దుల్లో దాడులకు తెగబడుతోంది. కాల్పుల విరమణ అంగీకారం తెలిపిన కొన్ని గంటల వ్యవధిలోనే.. పాక్ డ్రోన్లు.. జమ్మూ కాశ్మీర్‌లోని పలు ప్రాంతాలపై దాడులు చేయడం ఇప్పుడు తీవ్ర ఉద్రిక్తతకు దారి తీస్తోంది. మొదట కాల్పుల విరమణ కోసం పాకిస్తాన్ అధికారులే భారత్‌కు ఫోన్ చేయగా.. ఇప్పుడు చీకటి పడగానే మళ్లీ దాడులకు దిగడం సంచలనంగా మారింది. గత కొన్ని రోజులుగా రాత్రి అయితే చాలు.. పాకిస్తాన్ నుంచి డ్రోన్లు, క్షిపణులు భారత్ వైపు దూసుకువస్తూనే ఉన్నాయి. భారత్‌లోని పౌరులు, వైమానిక స్థావరాలు, నివాస ప్రాంతాలు, స్కూళ్లు, కాలేజీలు, ఆస్పత్రులే లక్ష్యంగా పాక్ సైన్యం టర్కీ డ్రోన్లతో విరుచుకుపడుతుండగా.. భారత్ సైన్యం వాటిని ఎక్కడికక్కడ అడ్డుకుంటూనే ఉంది. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌తో పాక్ డ్రోన్లను పటాపంచలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఇవాళ తమ దేశ మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆ తర్వాత రెండు దేశాలు కూడా ఆ విషయాన్ని ధృవీకరించాయి.

ఈ క్రమంలోనే భారత్-పాకిస్తాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొద్దిసేపట్లోనే ఆ దేశం తన బుద్ధిని చూపించింది. ఒప్పందాన్ని ఉల్లంఘించి మరీ అంతర్జాతీయ ..మిగతా 2లో



### అట్టహాసంగా ప్రారంభమైన
## మిస్ వరల్డ్ పోటీలు

### హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
### పాల్గొన్న 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు
### పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
### 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన

**హైదరాబాద్, మే 10 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీలు 2025 అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ ప్రపంచ సుందరీ కిరీటం కోసం పోటీపడుతున్నారు. భారత దేశం తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, డీజీపీ జితేందర్, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## చర్చలు జరిపి ఒప్పించాము

### కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి
### సోషల్ మీడియాలో డొనాల్డ్ ట్రంప్ పోస్ట్



**వాషింగ్టన్ మే 10 (ప్రభాత ఉదయం):** భారత్- పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన ట్రూత్‌సోషల్‌లో శనివారం సాయంత్రం ఓ పోస్ట్ పెట్టారు. అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తక్షణమే కాల్పుల విరమణ ..మిగతా 2లో

## మే 12న భారత్-పాక్ చర్చలు



**న్యూఢిల్లీ, మే 10 (ప్రభాత ఉదయం):** గత కొన్నిరోజులుగా భారత్, పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతలకు తాత్కాలికంగా తెరపడింది. రెండు దేశాల మధ్య జరిగిన చర్చల తర్వాత భారత్, పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించినట్లు శనివారం కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దీనికి సంబంధించి పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) శనివారం మధ్యాహ్నం భారత డీజీఎంఓకు ఫోన్ చేసినట్లు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. ఆ తర్వాత రెండు దేశాలకు చెందిన ఉన్నతాధికారులు చర్చలు జరిపి కాల్పుల విరమణకు ఓకే చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చల తర్వాత నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ.. త్రివిధ దళాలు తమ దాడులను తక్షణమే నిలిపివేయాలని ఒక అవగాహ నకు వచ్చినట్లు వెల్లడించారు.



### ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని
## ఎగదోస్తున్న పాక్

### భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర
### పహల్గామ్ దాడికి భారత్ ధీట్కైన జవాబిస్తోంది
### ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక

**న్యూఢిల్లీ, మే 10 (ప్రభాత ఉదయం):** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఓవైసీ పాల్గొన్నారు.భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని హిందూ, ..మిగతా 2లో

### 5 వేల సర్వేయర్ల పోస్టులకు
## నోటిఫికేషన్ విడుదల

### సర్వే విభాగంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష
### 5000 సర్వేయర్ల భర్తీకి నిర్ణయం.. 50 రోజుల పాటు శిక్షణ
### తర్వాత విధుల్లోకి తీసుకోనున్న ప్రభుత్వం



**హైదరాబాద్, మే 10 (ప్రభాత ఉదయం):** తెలంగాణ రాష్ట్రంలో సర్వే విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. అర్హులైన నిరుద్యోగులు ఈ నెల 17వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించిన మంత్రి, త్వరలో 5 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు అందుబాటులోకి వస్తున్నట్లు తెలిపారు. సచివాలయంలో సర్వే, సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ శాఖపై మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సర్వే, సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, సీసీఎల్ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.మకరందు తదితరులు పాల్గొన్నారు.

సర్వేయర్ల అవసరం ఉంది : భూముల పంచాయితీలకు శాశ్వత పరిష్కారం కోసమే సర్వే, సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్‌ను మరింత బలోపేతం చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే పటాన్ని జత పరచడం తప్పనిసరి చేసినట్లు తెలిపారు. దీంతో సర్వే విభాగం పాత్ర మరింత క్రియాశీలం కానుందని, భూ భారతి చట్టంలో పేర్కొన్నట్లు ప్రభుత్వ లక్ష్యం ..మిగతా 2లో



### ఆపరేషన్ కగార్‌కు
## సిందూర్ ఎఫెక్ట్

**హైదరాబాద్, మే 10 (ప్రభాత ఉదయం):** ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడిరది. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలిక బ్రేక్ వేసింది. భారత్ - పాకిస్థాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడిరది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రిప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు ..మిగతా 2లో

# రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీకి అనుకూలం

**బీజేపీ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలియచేసిన ఆ పార్టీ సీనియర్ నాయకులు వేముల మల్లేష్**

**వంతంగి రాజ్ భూపాల్ గౌడ్**

బుద్వేల్, మే 10(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ కి అనుకూలంగా ఉందని, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడంతో పాటు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్ళేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పం తంగి రాజ్ భూపాల్ గౌడ్ గౌడ్ అన్నారు. శనివారం బీజేపీ సీనియర్ నాయకుడు, రాజేంద్రనగర్ కు చెందిన వేముల మల్లేశ్ పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలసి జిల్లా అధ్యక్షుడు అయినందుకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ముగ్గురు కార్పోరేటర్లున్నారని, ఒక మ న్సిపాలిటీకి వైస్ చైర్మన్ గా బీజేపీ వ్యక్తి ఉండేవారని, పలువురు కౌన్సిలర్లు బీజేపీ కి ఉన్నారని గుర్తు చేశారు. ప్రజలు కూడా బీజేపీ వైపు ఆసక్తి తో ఉన్నారన్నారు . గత శాసనసభఎన్నికలలో బీజేపీ రెండవ స్థానంలో నిలిచిందన్నారు. గెలుపు బీజేపీదే అయినప్పటికీ ఓ వర్గం వారి ఓట్లతో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచాడన్నారు. రాబోయే రోజులలో బీజేపీకి మంచి అవకాశాలుంటాయని, అయితే పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలను



తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసే వారిగా ఉండాలన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలన్చిచ్చిందని, వాటిలో ఒకటి రెండు మినహాయించి మిగతా వాటిని తీర్చడంలో ఘోరంగా విఫలమైందన్నారు. వీటన్నింటిని ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. పార్టీ సీనియర్ నాయకులు వేముల మల్లేశ్ మాట్లాడుతూ, నిరంతరం ప్రజలలో ఉ ండి పార్టీ కోసం పనిచేస్తున్నామన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మాత్రమే ప్రజా సమస్యలు పరిష్కరించేవారిగా ఉన్నారన్నారు. రాబోయే రోజులలో ప్రజలకు మరింత అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



## భారత ఆర్మీకి సంఘీభావంగా కొత్తకోట పట్టణంలో శాంతి ర్యాలీ

కొత్తకోట, మే 10(ప్రభాత ఉదయం) భారత్ పాక్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశ ప్రజలను తమ ప్రాణాలను పణంగా పెట్టి కాపాడుతూ వీరోచిత పోరాటం చేస్తున్న ఆర్మీ జవాన్ లకు సంఘీ భావంగా కొత్తకోట పట్టణ కేంద్రంలో ఉదయపు నడక వాకింగ్ క్లబ్ ల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు ముందుగా పాక్ ఎదురు కాల్పులతో వీర మరణం పొందిన మురళీ నాయక్ కు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం పట్టణం లోని పుర వీధుల గుండా దాదాపు 200 బైక్ లతో భారత్ మాతకి జై , వందేమాతరం , అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ కార్యక్రమం లో వాకింగ్ గ్రూప్ సభ్యులు వాకింగ్ వారియర్స్ వామన్ గౌడ్ బృందం , ఆరోగ్య క్లబ్ శేఖర్ గౌడ్ బృందం , వందే మాతరం క్లబ్ దేవన్న బృందం , ఛత్రపతి క్లబ్ స్టార్ ఆంజనేయులు బృందం తదితరులు పాల్గొన్నారు .



## అడవుల రక్షణకు చర్యలు తీసుకోవాలి:

**మంత్రి కొండా సురేఖ**

వరంగల్ మే 10,( ప్రభాత ఉదయం బ్యూరో): రాష్ట్రంలో అడవుల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. శనివారం తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్ పర్సన్ మేనేజింగ్ డైరెక్టర్ సునీత భగవత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అటవీ అభివృద్ధితో పాటు హరిత తెలంగాణ లక్ష్యాల అమలులో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతు సమస్యలను పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్

వరంగల్ మే 10,( ప్రభాత ఉదయం బ్యూరో): ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగం పెంచాలని సిబ్బందినీ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండల పరిధిలోని లేబర్తి నల్లబెల్లి గ్రామాల్లో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు అందించిన దరఖాస్తు లను పరిశీలించారు. అలాగే ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలపై రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు .రైతులకు సమస్యలు రాకుండా పరిష్కరించాలని సిబ్బందికి తెలిపారు.



మాట్లాడుతున్న భూపాల్

## ఈ నెల 20న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి: భూపాల్

బుద్వేల్, మే 10(ప్రభాత ఉదయం): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చారని, అలా కాకుండ 44 కార్మిక చట్టాలను యదావిదం గా ఉంచాలని కోరుతు ఈ నెల 20న వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మెను చేపడుతున్నామని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ అన్నారు. సమ్మెను విజయవంతం చేయడానికి కాటేదాన్, గగన్ పహాడ్, సాతంరాయి, బాబుల్ రెడ్డినగర్ ప్రాంతాలలో పనిచేస్తున్న కార్మిక సోదరులంతా కలసి రావాలని కోరారు. శనివారం కాటేదాన్ సీఐటీయు కార్యాలయంలో కార్మిక సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలు వల్ల కార్మికులకు ఎనిమిది గంటల పనిదినాలు పోయి 12 గంటల పనిదినాలు వచ్చాయన్నారు. వలస కార్మికుల శ్రమను పరిశ్రమల యజమానులు దోచుకుం టున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు జె.రుద్రకుమార్, డి.జగదీశ్, సహాయ కార్యదర్శులు అల్లి దేవేందర్, వీరయ్య, స్వప్న, సునీత, ఎల్లేశ్, ఈ నర్సింహ్మా, ఎల్లయ్య, పెంటయ్య, బుగ్గ రాములు, బి.బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.



యుద్ధంలో వీర మరణం పొందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ర్యాలీ నిర్వహిస్తున్న హైదర్ గూడ బస్తీ ప్రజలు

## దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ల త్యాగం మరువలేనిది

బుద్వేల్, మే 10(ప్రభాత ఉదయం): భారత్–పాక్ యుద్ధంలో దేశం కోసం పోరాడుతూ వీరమరణం పొందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి కలుగాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ బస్తీ ప్రజలు భగవంతున్ని కోరుకున్నారు. శనివారం హైదర్ గూడ మహాత్మా గాంధీ విగ్రహం ఆవరణలో బస్తీ కి చెందిన యువకులు, వివిధ పార్టీల నాయకులు, సామాజిక సంఘాల సభ్యులు సమావేశమై భారత్ కు మద్దతుగా ప్రతిజ్ఞ చేశారు. యుద్ధంలో మరణించిన భారత జవాన్ల కు ఘనంగా నివాళులర్పించారు. దేశ భద్రత కోసం అహర్నిశలు పోరాడుతున్న ఆర్మీ, బీఎస్ఎఫ్. వాయు సేన, నేవీ జవాన్లకు దేశ ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉ ందన్నారు. ఆర్మీ హమ్ తుమారా సాత్ హై అంటు నినాదాలు చేశారు. భారత్ మాతా కి జై అంటు నినాదాలు చేశారు. మరణిం చిన వీర జవాన్ల ఆత్మలకు శాంతి కలుగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## నేడు గగన్ పహాడ్‌లో విద్యుత్తు సరఫరాల అంతరాయం



రాజేంద్రనగర్, మే 10(ప్రభాత ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గల ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం పదిన్నర నుండి 11 గంటల వరకు పహల్ ఫుడ్ కంపెనీ, శివాజీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు శివాజీ నగర్ పారిశ్రామిక వాడ కొంత ప్రాంతం, శివశక్తి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ పరిసరామిక వాడ ప్రాంతం, 10:30 నుండి 11 గంటల వరకు డైమండ్ కంట, తమిళనాడు హోటల్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.




యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ర్యాలీ నిర్వహిస్తున్న సీ ఐ టీ యు నాయకులు

## వీర మరణం పొందిన జవాన్లకు నివాళులర్పించిన సీఐటీయు నాయకులు

బుద్వేల్, మే 10(ప్రభాత ఉదయం): భారత్ – పాకిస్థాన్ ల మధ్య జరిగిన యుద్ధంలో వీర మరణం పొందిన మురళీ నాయక్, సచిన్ యాదవ్ లకు సీఐటీయు రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. కాటేదాన్ సీఐటీయు కార్యాలయం నుంచి స్వప్న థియోటర్ వరకు ర్యాలీ నిర్వహించి యుద్ధంలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలుగాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ల త్యాగం ఎంతో గొప్పదన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తు భారత్ పై ఉసిగొల్పుతున్నారని, వారి ఆగడాలను ప్రతి భారతీయ డు ఖండించాల్సిన అవసరం ఉ ందన్నారు. కార్యక్రమంలో సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూ పాల్, సహాయ కార్యదర్శి కె. రమేశ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్, జిల్లా ఉ పాధ్యక్షులు జె.రుద్రకుమార్, డి.జగదీశ్. సహాయ కార్యదర్శులు అల్లి దేవేందర్, వీరయ్య, స్వప్న, సు నీత, ఎల్లేశ్, ఈ నర్సింహ్మా, ఎల్లయ్య, పెంటయ్య, బుగ్గ రాములు, బి.బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో న్యాయవాది యాదయ్య మృతి



బుద్వేల్, మే 10 (ప్రభాత ఉదయం): సీనియర్ న్యాయవాధి, రాజేంద్రనగర్ సర్కిల్ గగన్ పహాడ్ నివాసి, ప్రస్తుతం బవానీకాలనీ కెన్వర్త్ లో నివాసం ఉంటున్న గుంటి యాదయ్య (56) శనివారం గుండెపోటు తో మరణించారు. ఆయనకు భార్య సునీత తో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. యాదయ్య న్యాయవాదిగానే కాకుండ సీపీఎం పార్టీలో చురుకుగా పాల్గొనేవారు. యాదయ్య మరణవార్త గురించి తెలుసుకున్న సీపీఎం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జె.రుద్రకుమార్, బీజేపీ దళితమోర్చా రంగారెడ్డి జిల్లా నాయకులు జోగి రవి, న్యాయవాది దేశాల భూపాల్ తో పాటు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# కల్లాలకే పరిమితమైన తెలంగాణ వడ్లు

**కర్ణాటక వడ్లకే ప్రాధాన్యత ఇస్తున్న అధికారులు, సెంటర్ నిర్వాహకులు**

**వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద రాజకీయం చేస్తున్న నిర్వాహకులు**

**గన్నీ బ్యాగులు లేవంటూ రైతుల వడ్లను కొనుగోలు చేయని వైనం**

**రాత్రిరాత్రికే కర్ణాటక నుంచి కల్లాలకు వడ్లను తరలిస్తున్న వైనం**

**ఐకెపి సెంటర్ కు తాళం వేసి నిరసన తెలిపిన కొండాపురం రైతులు**



గద్వాల జిల్లా ప్రతినిధి, మే 10(ప్రభాత ఉదయం) అధికారులు, దళారులు, ఐకేపీ సెంటర్ నిర్వాహకులు కుమ్మక్కై రాత్రి రాత్రికే కర్ణాటక రాష్ట్రం నుండి వరి ధాన్యం కొనుగోలు సెంటర్ లకు తరలించి కొనుగోలు చేస్తున్నారని కేటిదొడ్డి మండల రైతులు ఆరోపించారు. తెలంగాణలో పండించిన వడ్ల ధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ ప్రకటించడంతో దళారులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు ఈ అక్రమ దందాకు తెర లేపారు. కేటిదొడ్డి మండలం కొండాపురం, వెంకటాపురం, ఈర్లబండ, యర్సన్ దొడ్డిలి ఐకేపీ కొనుగోలు సెంటర్ ల్లో ఇక్కడి రైతులు పండించిన వరి ధాన్యం కేవలం కల్లాలకే పరిమితం చేశారని, తేమ శాతం ఉన్న కూడా నిర్వాహకులు గన్ని బ్యాగులు లేవని వడ్లను కొనుగోలు చేయడంలేదని రైతులు ఆరోపించారు. రాత్రి రాత్రికే సరిహద్దులోని కర్ణాటక రాష్ట్రం నుండి కొన్ని సెంటర్ లకు భారీ మొత్తంలో వడ్లు వస్తున్నాయని, వాటిని మాత్రమే కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. ఇందుకు నిరసిస్తూ శనివారం కేటి దొడ్డి మండలం కొండాపురం గ్రామం రైతులు ఐకెపి సెంటర్ కు తాళం వేసి నిరసన చేపట్టారు. సెంటర్ నిర్వాహకులు ఇక్కడి వడ్లను కల్లాలకే పరిమితం చేసి కర్ణాటక నుంచి అక్రమంగా తెచ్చిన వడ్లను కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నారని రైతులు ఆరోపించారు. అంతే కాకుండా సివిల్ సప్లయ్ అధికారులు, మిల్లర్లతో కుమ్మక్కై కర్ణాటక వడ్లకే ప్రాధాన్యత ఇవ్వడంలో మతలబు ఏమిటని రైతులు నిలదీశారు. సమస్యను మ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వడ్లను కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.



న్యాయమూర్తిగా ఎంపికైన స్వర్ణ మల్లికను సన్మానిస్తున్న సిపిఎం నాయకులు

## ఆణిముత్యం న్యాయమూర్తిగా ఎంపికైన స్వర్ణం మల్లికకు శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు

గద్వాల జిల్లా ప్రతినిధి, మే10(ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రానికి చెందిన సంఘం స్వర్ణ మల్లిక జూనియర్ సివిల్ జడ్జిగా ఎన్నికైన సందర్భంగా సిపిఎం నాయకులు శు భాకాంక్షలు తెలియజేశారు. వారం రోజుల క్రితం వెలువడిన ఫలితాల్లో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైంది. జూనియర్ సివిల్ జడ్జి నియామక ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 44 మంది ఎంపిక కాగా అందులో జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది గట్టు సురేష్ కూతురు స్వర్ణ మల్లిక కూడా ఎన్నిక కావడం చాలా గొప్ప విషయం.సందర్భగా న్యాయవాది గట్టు సురేష్ ఇంటికి వెళ్లిన సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు. బిఆర్ఎస్ నాయకులు పచ్చర్ల శ్రీనివాసులు, లెక్షరర్లు గంట పరేష్ బాబు, గుడు సాబ్, జిమ్ ట్రైనర్ పాషా, అంతంపల్లి రేషన్ డీలర్ భీమన్న, సత్యం తదితరులు గట్టు మండలానికి గద్వాల జిల్లాకు ఇంతటి ఘన కీర్తి తెచ్చినటువంటి స్వర్ణ మల్లికను శాలువా పూల బోకేలతో సన్మానించి స్వీట్లు పంచి తమ శుభాకాంక్షలు తెలియజేశారు . జోగులాంబ గద్వాల జిల్లా నుండి మొట్ట మొదటి సారిగా నూతనంగా జూనియర్ సివిల్ జడ్జి ఫలితాల్లో స్వర్ణ మల్లిక జడ్జిగా ఎంపిక కావడం జోగులాంబ గద్వాల్ జిల్లాకే ఎంతో గర్వకారణం అన్నారు. తన తండ్రి సీనియర్ న్యాయవాది గట్టు సురేష్ పేరును నిలబెట్టడమే గాక జిల్లాకు కష్టపడి చదివి మంచి పేరు తెచ్చిందని సంఘం స్వర్ణం మల్లిక కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే తన తండ్రి సీనియర్ న్యాయవాది గట్టు సురేష్ తోపాటు తమ్ముడు సంతోష్, చెల్లెలుకు కూడా వారు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పిడుగుపాటు గుర్రై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గణేష్ను పరిశీలించి

## మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన ఎమ్మెల్యే

### పిడుగుపాటుతో మరణించిన బీహార్ హమాలీ బిట్టు భౌతిక దేహానికి నివాళులర్పించి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే

వరంగల్ మే 10,(ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని కోనాపురం సమీపంలో వర్ధన్నపేట పాక్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పిడుగుపాటుకు బీహార్ రాష్ట్రానికి చెందిన బిట్టు విన్ అనే వలస కూలి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంటాలు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా వర్షం కురవడంతో చెట్టు క్రిందికి తలదాచుకోవడానికి వెళ్లగా పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మృతదేహం వద్దకు వెళ్లి నివాళులు అర్పించి తక్షణ సహాయంగా 15,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం వర్ధన్నపేట వేంకటేశ్వర తండా చెందిన మూడు గణేష్ పిడుగుపాటుకు గుర్రై పట్టణం కేంద్రంలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతన్ని పరామర్శించి డాక్టర్ల తో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం వెంటనే వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి తరలించాలని ఎమ్మెల్యే నాగరాజు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పనిచేస్తున్న సమయంలో పిడుగుపాటుకు గుర్రై మృతి చెందిన వలస కార్మికుని మరణం నన్ను తీవ్రంగా కలిచివేసింది. వలస కార్మికులు మన రాష్ట్ర అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారు. ఇలాంటి విషాదకర సంఘటన జరగడం దురదృష్టకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇస్తున్నాను. వారికి తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కొనుగోలు కేంద్రాల వద్ద కార్మికుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మార్వో విజయ సాగర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ అభినందించిన ట్రాఫిక్ ఎస్ఐ

### ఆటోలో ప్రయాణించిన వ్యక్తి మరిచిపోయిన బ్యాగులను ట్రాఫిక్ కానిస్టేబుల్ కు అందజేసిన ఆటో డ్రైవర్

వరంగల్ మే 10,(ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలోని కాజీపేట ఫాతిమా అడ్డా దగ్గర శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు పస్రా కు చెందిన శ్రీరామ్ అనే వ్యక్తి ఆటో నెంబర్ %ూ 03ఖదీ%8318 నెంబర్ గల ఆటోలో హనుమకొండ బస్టాండ్ లో దిగి తన బ్యాగులు మర్చిపోయారు. అట్టి బ్యాగు నిజాయితీ గా ఫాతిమా అడ్డా దగ్గర డ్యూటీ చేస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ భూక్య గణేష్ కు ఆటో డ్రైవర్ బేడీగా జగదీశ్వర్ అందించగా బ్యాగులో ఉన్న వివరాలు తెలుసుకొని అట్టి వ్యక్తి కాల్ చేసి పిలిపించి బ్యాగును కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ రావెల్ల రామారావు చేతుల మీదుగా బ్యాగు బట్టలు 2000 రూపాయల నగదు అప్పగించగా బ్యాగును పోగొట్టుకున్న శ్రీరామ్ సంతోషాన్ని వ్యక్త పరిచాడు. ఆటో డ్రైవర్లు లను ఆటో డ్రైవర్ జగదీశ్వర్ ను కానిస్టేబుల్ గణేష్ ను, ఎస్ఐ రామారావు అభినందించారు.




# టాడ్ ఏరోస్పేస్ పాస్టనర్ కంపెనీ పై లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలి

### సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

కూకట్‌పల్లి, మే 10 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రశాంత్ నగర్ ఏరియాలోని టాడ్ ఏరోస్పేస్ పాస్టనర్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలని మోకాళ్ళ మీద నిలబడి కార్మికులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ప్రసంగించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత 25రోజులుగా కార్మికులు పరిశ్రమ గెట్ ముందు కూర్చుని నిరసన లు చేస్తుంటే ఏమి పట్టనట్లు ఉండటం సరైనది కాదని అన్నారు. కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న యాజమాన్యం మాకు మా హక్కులు కావాలని యూనియన్ పెడితే కార్మికులను పనుల నుండి తీసేసే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహించారు. ఈ చర్య రాజ్యాంగ విరుద్ధమని బేషజలకు వెళ్లకుండా కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కంపెనీ యాజమాన్యాన్ని హెచ్చరించారు. లేని పక్షంలో నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిక ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కుమార్, రహీమ్, గణేష్, బాబారావు, వినేష్, సత్యనారాయణ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలి

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



వరంగల్ మే 10,( ప్రబాత ఉదయం బ్యూరో): బారాస నాయకులు చేసే అసత్య ప్రచారాలు కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ తిప్పి కొట్టాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం సోషల్ మీడియా వారియర్స్ వర్క్ షాప్ కార్యక్రమంలో ఎంపీ పాల్గొని మాట్లాడారు .అత్యంత శక్తివంతమైన ప్రసార సాధనం సోషల్ మీడియా అని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు సోషల్ మీడియా వారియర్స్ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.

# అక్రమ సోదాలు చేయడం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమే



### నోటీసులు లేకుండా సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంట్లో సోదా చేయడాన్ని ఖండించిన కూకట్ పల్లి జర్నలిస్ట్ లు

### కెపిహెచ్బి రోడ్ నెంబర్ వన్ గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్ట్ సంఘాల నాయకుల నిరసన

కూకట్‌పల్లి, మే 10 (మెట్రో ఉదయం) ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఎలాంటి నోటీసులు లేకుండా "సాక్షి" దినపత్రిక ఎడిటర్ ఆర్. ధనుంజయ్ రెడ్డి ఇంటికి వెళ్లి సోదాలు చేయడాన్ని తెలంగాణ జర్నలిస్టుల సంఘం నాయకులు ఖండించారు. కెపిహెచ్బి కాలనీలోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద శనివారం జర్నలిస్ట్ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, అందుకు సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై అక్రమ సోధాలు చేయడమే అని అన్నారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ప్రభుత్వాలే బాధ్యతగా ఉండాలని, కక్షపూరితంగా దాడి చేయడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం తీరుకు ప్రజలను, జర్నలిస్ట్ లను చైతన్యపరిచి మరో ఉద్యమం చేసి జర్నలిస్టుల సంఘాల హక్కులను కాపాడుకుంటామని ఐ జేయు నాయకుడు, ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్యా వెంకట్ అన్నారు.

### ప్రశ్నించే గొంతును నొక్కి పెట్టేస్తారా..?

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతును నొక్కి పెట్టేస్తారా అని సాక్షి దినపత్రిక కూకట్ పల్లి జోన్ ఇంచార్జీ పరమేశ్ అన్నారు. ఇసుక, లిక్కర్, మైనింగ్, స్కాం లు, రైతులకు మద్దతు ధర కల్పించకపోవడం ఇలా ప్రభుత్వ వరుస వైఫల్యాలను ఎండగడుతున్న సాక్షి గొంతు నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసులు లేకుండా పోలీసులు ఇంట్లోకి చొరబడి సోదాలు చేయడం, భయపెట్టడం సాక్షి గొంతు నొక్కే ప్రయత్నం అని అన్నారు.

### రాజకీయ కక్ష సాధింపు లో జర్నలిస్టుల ఇంటిపై దాడిని ఖండిస్తున్నాం.

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు అందరికీ ఉందని దానిని నొక్కిపెట్టకూడదని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా జర్నలిస్టుల ఇంటిపై పోలీసులు వెళ్లడం ఖండిస్తున్నామని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని, లేదంటే విద్యార్థి సంఘాలు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు ఆర్ కె. దయ సాగర్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాణిక్ రెడ్డి, రాహుల్, నాగరాజు, ప్రవీణ్, జై కుమార్ , సాగర్ రెడ్డి, రాము, నవీన్, రమేష్, రాకేష్, కుల్ల రాజు, నరసింహ రావు, వెంకటేష్, రామారావు, హరి కృష్ణ, మారుతి సాగర్, పలు పార్టీ ల నాయకులు ఐస్ క్రీమ్ వెంకట్ రెడ్డి, శివా రెడ్డి, జొన్నల శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు దిలీఫ్, అశోక్ గౌడ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ఆది మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజారోహణం, యాగశాల ప్రవేశం

వరంగల్ మే 10,( ప్రబాత ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలోని దేశాయిపేట రోడ్ టీచర్స్ కాలనీ గణేష్ నగర్ లో శ్రీ ఆది మహా లక్ష్మి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 9 నుండి 14 వరకు జరిగే బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు శనివారం ద్వజరోహనం,యాగశాల ప్రవేశం, అనేక రకాల వైధిక కార్యక్రమాలు జరిగాయి. ఆదివారం11 గంటలకు లక్ష్మి నరసింహహా జయంతి సందర్భంగా అభిషేకం, 108 కళాశాలతో శ్రీమన్నారాయణ శ్రీ విల్లిపుత్తూర్ శ్రీస్వామి మనవాళమామునుల సన్నిధి 23 వ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శఠకోప రామానుజ జీయర్ స్వామి వారి ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ శఠకోప ముని రామానుజ జీయర్ స్వామివారు, శ్రీఆచార్య పాఠశాల ఆనందాశ్రమ, మేల్ కోటె వారి సమక్షములో నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాలకూరి రాఘవులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జూనియర్ సివిల్ జడ్జి గా ఎంపికైన కుమారి గంగిశెట్టి ప్రసీద ,దత్త పీఠం వారు నిర్వహించిన భగవద్గీత పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన మంతెన సరిత, చిటు మల్ల సంధ్య రాణి, చిటమల్ల శశి ధన్విన్ లకు ఆలయంలో బ్రహ్మోనోత్త మూలచే ఆశీర్వచనం, చిరు సన్మాసనమ్ నిర్వహించబడుతుం దని తెలిపారు.



# విశ్వకర్మ స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి:

### శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి

వరంగల్ మే ,10 ( ప్రభాత ఉదయం బ్యూరో): ఉమ్మడి వరంగల్ జిల్లా హనుమకొండలో విశ్వకర్మ స్వర్ణకార వసతి భవనాన్ని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వకర్మ స్వర్ణకారులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా నని తెలిపారు .ఈ కార్యక్రమంలో పలువురు సంఘం సభ్యులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# కూకట్‌పల్లిలో అక్రమ వలసదారులపై బీజేపీ నేతల వినతిపత్రం

కూకట్‌పల్లి, మే 10 (ప్రభాత ఉదయం): కూకట్‌పల్లి నియోజకవర్గంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివసిస్తూ, నకిలీ పత్రాలతో మోసాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై బీజేపీ నేతలు పోలీసులకు వినతిపత్రం అందించారు. జాతీయ భద్రతకు ఈ పరిస్థితి ముప్పుగా మారుతున్నదని వారు అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు నాయకత్వంలో బీజేపీ ప్రతినిధుల బృందం కూకట్‌పల్లి సీఐను కలిసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొనీ. దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ గళం వినిపించాల్సిన సమయం ఇదేనని "ఉగ్రవాదం మానవతకు విరుద్ధమైన నేరం. దేశ భద్రత, ప్రజల శాంతి, అభివృద్ధికి ఇది పెద్ద అడ్డంకి. మనం ఐక్యంగా నిలబడి ఉగ్రవాదాన్ని శాసించి, సమాజాన్ని శాంతియుతంగా తీర్చిదిద్దాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, జిల్లా కార్యదర్శి తూము శైలేష్ కుమార్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విజయ భవాని, నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మెడికవర్ హాస్పిటల్ పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను నిరవహించడం అభినందనీయం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

కూకట్‌పల్లి, మే 10 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని పేద ప్రజలకు పార్టీ తరపున ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ 114 డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం కెపిహెచ్బి కాలనీ ఏడో పేస్ లోని బాస్కెట్ బాల్ గ్రౌండ్ లో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఆయన స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ వైద్య శిబిర నిర్వాహకులు రంగ, నితీష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, పొడుగు అప్పారావు, అరవింద్ రెడ్డి, రంగస్వామిలను అభినందించారు. భవిష్యత్తులోనూ పార్టీ నాయకులు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, మేకల మైఖేల్, అంజిబాబు, రమణ దితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షం ...ఇబ్బందుల్లో రైతులు



వరంగల్ మే 10, (ప్రభాత ఉదయం బ్యూరో): ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వర్షం కురిసింది .ఉరుములు మెరుపులతో సాయంత్రం సమయంలో వర్షం రావడం జరిగింది. జనగాం జిల్లా దేవరుప్పల, వర్ధన్నపేట మండలం జమ్మన్నపేట కొత్తపల్లి ఇల్లంద గ్రామాల్లో శనివారం వర్షం కురిసింది. ఆకాల వర్షాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు రైతులు పండించిన పంట మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉండటం వల్ల తడిసి పోతాయని భయము నెలకొంది. వరి ధాన్యం తడవడంతో ధాన్యం ధర తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .అలాగే ఆకాల వర్షానికి గాలి దుమారానికి మామిడి తోటలో మామిడికాయలు రాలి రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608